అడల్ట్స్ ఓన్లీ కథ

# రంగుల కల

''అమ్మా! నారాయణ వచ్చాడే'' అన్నది మాధురి.

''ఏం నారాయణా మా పిల్లలకు కలర్ టీవీ పిచ్చి ఎక్కించావే. రోజుకి పది రూపాయలు కడితే ఇప్పిస్తానన్నావంట. వీళ్లు నన్ను చంపుతున్నారు'' అన్నది రాజమ్మ.

''అవునక్కా! నేను పనిచేసే షాపులో ఇప్పిస్తా! కొత్త స్కీము వచ్చిందిలే'' అన్నాడు నారాయణ స్టూలు మీద కూర్చుంటూ.

''చుట్టుపక్కల వాళ్లకంతా కలర్ టీవీలున్నాయని మా పిల్లలకు వెర్రి పట్టుకుంది'' అన్నది రాజమ్మ.

''జనానికి ఏదోక వెర్రి లేకపోతే కంపెనీ వోళ్ళ వ్యాపారం ఎట్లా సాగుతదక్కా!'' అని నవ్వాడు నారాయణ.

''ఏంటో వున్నదాంతో సర్దుకోడం కుదరట్లా! మీ బావ సంపాదన ఆడి తాగుడికి సరి. నేను రెక్కలు ముక్కలు చేసుకుంటే గాని ఇల్లెల్లడంలా'' అని తన గోడు వెళ్ళబోసుకుంది రాజమ్మ.

పదేళ్ల మాధురి, ఏడేళ్ల గోపి తల్లివైపు, నారాయణవైపు ఆసక్తిగా చూస్తున్నారు. ఇంట్లో డొక్కు పోర్టబుల్ టీవీ చూడబుద్ధి కావడంలేదు వాళ్లకి. అందరిళ్లల్లో కలర్ టీవీలే.

''రోజూ పది రూపాయలు కట్టాలంటే మీ బావని పీడించాలి నేను'' అన్నది.

''ఏదో ఒకటి చెయ్యి. ముందైతే వెయ్యి రూపాయలు కట్టుచాలు. టీవీ తెచ్చి బిగిస్తా. తర్వాత రోజూ పది ఇస్తే చాలు'' చెప్పాడు నారాయణ.

''ఒక్కసారే వెయ్యి రూపాయలు యాడ తేవాలబ్బా! అమ్మగారి నడిగి చూస్తా!'' అన్నది రాజమ్మ.

నారాయణ షాపుకి టైమయిందని చెప్పి వెళ్లి పోయాడు.

★ ★ ★

రాజమ్మ తెల్లవారు జామున ఆరుగంటల నుంచి మొదలుపెట్టి నాలుగు ఇళ్లల్లో యంత్రంలా పని చేస్తుంది. ఎనిమిదింటికి ఇంటికి చేరి తను పని చేసిన ఇళ్లల్లో ఏమైనా చద్ది అన్నం కూరలు ఇస్తే పిల్లలకు పెట్టి బడికి పంపిస్తుంది. లేకపోతే గబగబా ఇంత అన్నం వండిపెడుతుంది.

సాయిలు మాత్రం పదింటికి లేస్తాడు. అతనికి చద్ది అన్నం, కూరలు ఇష్టం ఉండవు. అనసూయమ్మ ఇంట్లో అట్లు కావాలి. వేడి వేడి అట్లు తిని చాయ్ తాగి పనిలోకి పోతాడు. పనంటే ఏ ఫ్యాక్టరీలోనో ఉద్యోగం కాదు. అడ్డాలో కూలబడతాడు. పని దొరికితే పోతాడు. లేకపోతే అటూ ఇటూ తిరిగి ఇంటికొస్తాడు. చీకటి పడ్డాక తాగడానికి డబ్బులివ్వమని పీడిస్తాడు.



వాణిశ్రీ

అంజయ్య నగర్‌లో సొంత ఇల్లు ఏర్పాటు చేసుకోబట్టి ఏదోలా బతికిపోతోంది. పదేళ్ల క్రితం ఒక రాజకీయ నాయకుడి ప్రోద్బలంతో అక్కడ అందరితోపాటు గుడిసె వేసుకుంది. డబ్బులు తీసుకుంటేనేంగాని తమకి మేలు జరిగింది. అద్దె గుడిసెలో వుండే ఖర్మ తప్పింది. నెమ్మదిగా గుడిసె స్థానంలో రేకుల ఇల్లు కట్టుకోగలిగింది. రాజమ్మ పెళ్లయిన తర్వాత అదే గొప్ప ఎచీవ్‌మెంట్.

## నికిత దశ తిరిగేనా?

**తెలుగులో 'నికిత'గా పాపులర్ అయిన ముంబాయ్ ముద్దుగుమ్మ నికితా ఠక్రాల్‌కి తెలుగులో పవన్ కల్యాణ్, హిందీలో షారుఖ్ ఖాన్ అంటే అభిమానమట. ఇటీవల 'నీ నవ్వే చాలు' సినిమా ఆమె కెరీర్‌కి ఎలాంటి మేలూ చేయలేకపోయినా రాబోయే 'అనసూయ' సినిమాపై ఆశల్ని పెంచుకుంటోంది. అయితే ఇందులో భూమికే మెయిన్ హీరోయిన్‌గా తెలుస్తోంది. జూలై ఆరవ తేదీన ఇరవయ్యారవ ఏట ప్రవేశించిన నికిత గ్లామరస్ స్టార్‌గానైనా సక్సెస్ సాధించాలనే పట్టుదలతో తెరపై అందచందాలు ఆరేసే విషయంలో అంతగా అభ్యంతరాలు చెప్పడం లేదని సినీజనాల ఉవాచ.**

మామూలుగా తెల్లవారగానే లేచి పనికి బయల్దేరింది. తను పనిచేసే నాలుగు ఇళ్లలో యశోదమ్మ ఒక్కతే సౌండ్ పార్టీ. ఎప్పుడైనా అడ్వాన్సుగా అవసరానికి ఇస్తుంది. యశోదమ్మనే వెయ్యి రూపాయలు అడ్వాన్సుగా అడగాలని నిర్ణయించుకుంది.

పనంతా పూర్తిచేసి ''అమ్మగారూ!'' అని చేతులు నలుపుకుంటూ నిల్చున్నది.

యశోదమ్మ రాజమ్మ అవసరాన్ని గ్రహించింది. దానికి డబ్బు అవసరం వచ్చింది కాబోలు. దీనికి ఇవ్వనే కూడదు అనుకుంది. ఈమధ్య రాజమ్మ పని ఆమెకు సంతృప్తికరంగా వుండడం లేదు. చుట్టాలొచ్చినప్పుడు 'పని ఎక్కువైందని గొణుగుతోంది'. ఆ మధ్య కూతురు పురుడికి వచ్చినప్పుడు నాలుగు నెలలపాటు నెలకి రెండు వందలు ఎక్కువ వసూలు చేసింది. బైట పని చెప్తే నాకు వీలుకాదు అమ్మగారూ అని హడావుడిగా వెళ్లిపోతుంది.

''ఏంటే రాజమ్మా?'' అడిగింది యశోదమ్మ.

''వెయ్యి రూపాయలు అడ్వాన్సు కావాలమ్మా! నెలకింతని పట్టుకుందురు గాని'' అన్నది రాజమ్మ.



''అంత డబ్బు ఎందుకే?''

నారాయణ చెప్పిన కలర్ టీవీ స్కీమ్ గురించి చెప్పింది రాజమ్మ. యశోదమ్మకి మండిపోయింది. దీనికి కలర్ టీవీ కావాల్సొచ్చిందా? బ్లాక్ అండ్ వైట్‌లో బొమ్మలు కనపడవా బడాయి కాకపోతే?

''నా దగ్గర అంత డబ్బెక్కడితే? ఏదో అబ్బాయి నెల నెలా కాస్త పంపిస్తున్నాడు కాబట్టి బతికిపోతున్నాం. మీ అయ్యగారికొచ్చే పెన్షన్ ఏ మూలకొస్తుందీ?'' అని తన ఇబ్బందులు ఏకరువు పెట్టింది.

రాజమ్మ ఏమనలేక నిలబడింది.

''మీ అయ్యగారు రిటైరైనాక ఖర్చులు మరీ పెరిగిపోయాయి. ఉద్యోగంలో ఉన్నప్పుడు సెలవు దొరకలేదనో, ఇన్‌స్పెక్షననో ఏదోక సాకు పెట్టుకుని పెళ్లిళ్లకే వాటికే వెళ్లకుండా తప్పించుకునే వాళ్లం. ఇప్పుడేముంది మీ ఆయనకి ఖాళీయేగా? చేసేదేవుంది తప్పకుండా రండి అని ఫోన్‌లో దబాయిస్తున్నారు. మా పిన్ని మనవరాలి పెళ్లి. నేనిప్పుడే బయల్దేరి వెళ్తున్నా! రెండు రోజులు నీకు అంట్ల పని లేదు. అయ్యగారు హోటల్లో తింటారు. ఇల్లు ఊడ్చిపో'' అన్నది యశోదమ్మ.

రాజమ్మ వుసూరుమంటూ బయల్దేరింది. పిల్లల కోరిక తీర్చలేక పోతున్నానని బాధ కలిగింది.

మర్నాడు ఉదయం వెళ్లేసరికి యశోదమ్మ ఇంట్లో లేదు. ఇల్లు వాకిలి వూడ్చి బయల్దేరబోతుంటే చంద్రమౌళి జీడిపప్పుల పేకెట్ రాజమ్మకి యిచ్చి ''కాస్త నెయ్యితో వేయించి వుప్పు, కారం చల్లిపెట్టు. సాయంకాలం పార్టీ చేసుకోవాలి. మీ అమ్మగారు లేదుగా! మనకి ఇదే ఛాన్స్'' అని అదోలా నవ్వాడు.

చంద్రమౌళి వరండాలో కూర్చుని పేపరు చూస్తున్నాడు గాని ధ్యాసంతా రాజమ్మ మీదే వుంది. రాజమ్మ పెద్ద అందగత్తె కాదుగాని యావరేజ్. ఐతే మంచి వయసులో వుంది. ముప్పై ఏళ్ల ముద్ద. ఎత్తుకు తగ్గ లావుతో బలిష్టంగా వుంది. ఎట్లాగైనా ముగ్గులోకి దించాలి. డబ్బుకి లొంగనిది వుంటుందా? అతని కొలీగ్స్ ఇటువంటివే ఎన్నో అనుభవాలు కథలుగా చెప్పారు. అప్పట్లో అంత ఆసక్తి లేదు. ఇప్పుడంతా తీరికే. మనసులో కోరికలు రెక్కలు విప్పుకుంటున్నాయి.

''అయ్యగారూ! జీడిపప్పులు వేయించి బాండీలోనే వుంచా. నేను వెళ్లొస్తా!'' అన్నది రాజమ్మ.

''రాజమ్మా!''

''ఏంటయ్యగారూ!''

''నిన్న అమ్మగార్ని డబ్బులడుగుతున్నావుగా? ఎంతేంటి?''

''వెయ్యి రూపాయలయ్యగారూ!''

''ఎందుకేంటి?''

రాజమ్మ, నారాయణ చెప్పిన కలర్ టీవీ స్కీమ్ గురించి చెప్పింది.

''అంతోటి కలర్ టీవీ కొనడానికి రోజూ పది రూపాయలు నెలలపాటు కట్టాలా? వెయ్యి రూపాయలు అడ్వాన్సా! నువ్వు కావాలంటే నేను కొనివ్వనా?'' అన్నాడు నవ్వుతూ చంద్రమౌళి.

రాజమ్మ గుండె వేగంగా కొట్టుకుంది. ఆశ్చర్యంగా చూసింది చంద్రమౌళిని. అతనన్న మాటలు నమ్మలేనట్లుగా వున్నాయి. ఒక్కసారే అన్ని వేలు పెట్టి కలర్ టీవీ కొనిస్తాడా? తను కావాలంటే చాలా?

''అంతగా ఆశ్చర్యపోకు. నేనేం వూరికే కొనివ్వనులే. మీ అమ్మగారు లేనప్పుడు అప్పుడప్పుడూ నాకు కంపెనీ ఇవ్వాలె. ఏమంటావు? రాత్రి ఎనిమిది తర్వాతరా! రేపే కలర్ టీవీ కొనుక్కో!'' అన్నాడు చంద్రమౌళి.

రాజమ్మ యాంత్రికంగా అడుగులు వేసింది ఇంటివైపు.

★ ★ ★

రాజమ్మ రాకకోసం చీకటి పడిన దగ్గర్నుంచి ఎదురుచూస్తున్నాడు చంద్రమౌళి.

రాత్రి ఎనిమిదైంది.

రాజమ్మ వెళ్ళేసరికి చంద్రమౌళి డైనింగ్ టేబుల్ ముందు కుర్చీలో కూర్చున్నాడు. ఆమెను చూసి నవ్వాడు.

''నువ్వొస్తావో రావోనని అనుకుంటున్నానే రాజమ్మా!'' అన్నాడు చంద్రమౌళి.

''ఎందుకు రాను అయ్యగారూ? మీరు కలర్ టీవీ కొనిస్తానన్నారుగా?'' అని నవ్వింది రాజమ్మ.

చంద్రమౌళి రాజమ్మను చూసి లొట్టలేస్తున్నాడు.

''జీడిపప్పు ప్లేటులో వేసి, రెండు గాజు గ్లాసులు తీసుకురా!'' అన్నాడు.

రాజమ్మ జీడిపప్పు ప్లేటు టేబుల్ మీద పెట్టింది. చంద్రమౌళి రెండు గ్లాసుల్లో విస్కీ పోసి, సోడాతో నింపాడు.

''అట్లా చూస్తావేం? రావే'' అని చెయ్యి పట్టుకుని లాగి తన పక్క కుర్చీలో కూర్చోబెట్టాడు.

''నాకెందుకయ్యగారూ!'' అన్నది రాజమ్మ.

''ఎందుకేంటి? నాటుసారాయనుకున్నావేంటి? చాలా ఖరీదైన డ్రింక్. ఈ సీసా వెయ్యి రూపాయలు. ఇది తాగడానికి అదృష్టం ఉండాలి. ఈ టైంలో తాగితేనే మజా! జన్మకో శివరాత్రని తాగు. మీ అమ్మగారు లేనప్పుడే ఎంజాయ్ చెయ్యాలి'' అంటూ విస్కీ గ్లాసు రాజమ్మ చేతికిచ్చాడు.

ఇద్దరూ తాగుతూ కూర్చున్నారు. తర్వాత చంద్రమౌళి, రాజమ్మ నడుం చుట్టూ చేతులేసి బెడ్‌రూమ్‌లోకి తీసుకెళ్ళాడు.

''భలే వున్నావే రాజమ్మా! నీ అందం ముందు మీ అమ్మగారు బలాదూర్! నీకోసం ఎప్పట్నుంచో ఎదురు చూస్తున్నానే. ఇన్నాళ్ళికి దొరికావు'' చంద్రమౌళి మత్తుగా మాట్లాడుతూ రాజమ్మ చీర విప్పుతున్నాడు.

ఇంతలో కాలింగ్ బెల్ మ్రోగింది.

''అయ్యగారూ! ఎవరో వచ్చినట్లున్నారు'' అని రాజమ్మ హడావుడిగా చీర కట్టుకుంది.

''ఇంత రాత్రప్పుడు ఎవరే వచ్చింది? చూస్తానుండు'' అని విసుగ్గా వెళ్ళి తలుపు తీశాడు.

ఎదురుగా యశోదమ్మ నిల్చుని వుంది.

చంద్రమౌళి నిలువు గుడ్లేసుకుని నిలబడిపోయాడు. ప్రాణాలు పైపైకి పోతున్నాయి.

''ఏంటలా వణుకుతున్నారు?'' అంటూ లోపలికి వచ్చింది యశోదమ్మ.

బెడ్‌రూమ్‌లో నుంచి వస్తున్న రాజమ్మని చూసి ఆగ్రహంతో వూగిపోయింది యశోదమ్మ.

''అదన్నమాట సంగతి. నేను వూరెళ్లిన సమయం చూసి తాగి తందనాలాడుతున్నారన్న మాట. చెప్పవే రాజమ్మా! ఎన్నాళ్ళి నుంచి సాగుతోందీ నాటకం?'' అని రాజమ్మ జుట్టు పట్టుకుని వంగదీసి చీపురుతో బాదసాగింది యశోదమ్మ.

''కొట్టకండమ్మగారూ! నాదేం తప్పులేదు. అయ్యగారే కలర్ టీవీ కొనిస్తానన్నారు''

రాజమ్మ ఏడుస్తోంది.

తలుపు బాదిన చప్పుడైంది.

రాజమ్మకి మెలకువ వచ్చింది. కళ్ళు తెరిచి చూసింది. తను తన ఇంట్లోనే వుంది. చంద్రమౌళితో కలిసి తాగడం, యశోదమ్మ తనను కొట్టడం అంతా కలన్నమాట.

రాజమ్మ లేచి ముఖానికి పట్టిన చెమట తుడుచుకుని తలుపు తీసింది.

''ఏంటే నీయమ్మ... పట్టపగలు నిద్రేంటే..'' అని తిట్టుకుంటూ లోపలకొచ్చాడు సాయిలు.

''నీకేం పొద్దున పదింటిదాకా పడుకుంటావ్! నేను ఐదింటికే లేసెల్లి పనీపాటా చెయ్యాలి. పగలు కాసేపు నిద్ర పోకపోతే చస్తా!'' అన్నది విసురుగా.

''సర్లే.. సర్లే... ఎందుకట్టా అరిచి చస్తావ్!'' అన్నాడు సాయిలు.

కాసేపటికి పిల్లలు బడినుంచి వచ్చారు.

''అమ్మా! నారాయణ మామకి డబ్బులిచ్చావా? కలర్ టీవీ రేపు తెస్తాడా?'' ఆశగా అడిగింది మాధురి.

''డబ్బులెక్కడివే? నీ అయ్య సంపాదిస్తన్నాడా? ఆడి సంపాదన తాగుడుకే చాలదు. కలర్ టీవీ లేదు ఏం లేదు. నోర్మూసుకో'' కళ్ళెర్రజేసి అన్నది రాజమ్మ.

మాధురి బిక్క ముఖం వేసుకుని నిలబడిపోయింది. కళ్ళల్లో వూరిన నీళ్ళు తుడుచుకుంటూ వెళ్ళిపోయింది.

''ఎందుకే దాన్ని తిడతావ్?'' అన్నాడు సాయిలు.

''తిట్టాలా? తన్నాలా? చూసినవన్నీ కావాలి.. కలర్ టీవీ కావాలంట.. కలర్ టీవీ...'

రాజమ్మ ఎత్తి పొడుపులు భరించలేక ''కాస్త చాయ్ పొయ్యవే. తల పగిలిపోతోంది'' అన్నాడు సాయిలు.

★ ★ ★

మర్నాడు ఉదయం మూడు ఇళ్లల్లో పని చేసిన రాజమ్మ యశోదమ్మ ఇంటివైపు వెళ్లబోతూ ఆగింది.

'ఇక ఆ ఇంట్లో పని మానెయ్యాలి. అయ్యగారి కన్ను తన మీద పడింది. లేడి పిల్లలాంటి తను పెద్ద పులులకు దూరంగా వుంటే మంచిది. లేకపోతే తనకు ఆశలు చూపించో, పొగిడో బురదలోకి నెట్టేస్తారు. తనకు రంగుల కలలొద్దు. బ్లాక్ అండ్ వైట్ చాలు' అనుకుంది రాజమ్మ.

☆

